క్లుప్తంగా

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం



డ్రోన్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న అధికారులు

బూర్జ: భూముల రీ సర్వేతో సమస్యలు పరిష్కారమవుతాయని స్థానిక తహసీల్దార్ ఎస్.రమణారావు అన్నారు. మండలంలో గల ఉప్పినివలస, సింగన్నపాలెం గ్రామాల రెవెన్యూ పరిధిలో డ్రోన్ ద్వారా రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ కరణం కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ అవకాశం కల్పించారన్నారు. భూసర్వే చేసి స్టోన్ ప్లాంటేషన్ కూడా చేసే బాధ్యత తీసుకోవడం మంచి పరిణామమన్నారు. సర్వే సిబ్బంది, వీఆర్వోలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాకనాపల్లిలో ఫ్యామిలీ డాక్టర్



రోగులకు సూచనలిస్తున్న డాక్టర్ అలేఖ్య

మెళియాపుట్టి: మండలంలోని సిరియాఖండి సచివాలయం పరిధిలోని మాకనాపల్లి గ్రామంలో మెళియాపుట్టి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని డాక్టర్ అలేఖ్య నిర్వహించారు. పలువురికి సుగర్ పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి వైద్యాన్ని అందించారు. వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని, మంచి ఆహారం తీసుకోవాని సూచించారు. పలువురు గర్భిణులను పరీక్షించి వారికి సలహాలు, సూచనలను అందించారు. ప్రతీనెలా ఆరోగ్య కేంద్రానికి వచ్చి చెక్ చేయించుకోవాలన్నారు. 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండి



స్కూల్లో చేరుతున్నట్లు అంగీకార పత్రాలు చూపుతున్న విద్యార్థులు

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని, అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు సర్కారు పాఠశాలలను ఆదరించాలని సత్యవరం స్కూల్ హెచ్‌ఎం కృష్ణంరాజు, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. స్కూల్ పరిధిలోని సత్యవరం, దూకలపాడు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ స్కూళ్లలో అమలవుతున్న విద్యా విధానాన్ని వివరించారు. పలువురి వద్ద అంగీకార పత్రాలను తీసుకున్నారు.

మండలానికి చేరిన విద్యాకానుక కిట్లు



పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

ఎల్.ఎన్.పేట: ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన మండలానికి జగనన్న విద్యా కానుక కిట్లు వచ్చాయని ఎంఈఓ ఎస్.శ్రీనివాస్ మంగళారం తెలిపారు. ఇప్పటివరకు యూనిఫాం 1,161 (అబ్బాయిలు), 1,296 (అమ్మాయిలు) వచ్చాయన్నారు. నోట్ బుక్స్ 14,486, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు 263, పాఠ్య పుస్తకాలు 8,361 వచ్చాయన్నారు. షూస్, సాక్సులు, బ్యాగులు, బెల్టులు ఇంకా రావల్సి ఉన్నాయన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేనాటికి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం



ఇంగ్లిష్ కథలు చదువుతున్న విద్యార్థులు

పొందూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణశిబిరం కొనసాగుతుంది. లైబ్రేరియన్ పీపీ భాస్కరరాజా మంగళవారం విద్యార్థులతో ఇంగ్లిష్ కథలు చదివించడం, రాయించడం చేయించారు. ఈ శిబిరంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వలంటీర్లు సంక్షేమ వారధులు



ఎల్.ఎన్.పేట: సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో నియమించిన గ్రామ, వార్డు వలంటీర్లు అంతే నమ్మకంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చారని పాతపట్నం ఎమ్మెలే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని తురకపేట గ్రామ సచివాలయం వద్ద వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ వలంటీర్లను ఘనంగా సత్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న గ్రామ, వార్డు వలంటీర్లు అంటే సీఎం జగన్‌కు ఎంతో గౌరవం ఉందన్నారు. అంతే గౌరం ప్రజల వద్ద వలంటీర్లు పొందారని కొనియాడారు. రాజకీయాలతో పనిలేకుండా అర్హత కలిగిన ప్రతీ ఒక్క లబ్ధిదారుని ఇంటి వద్దకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగనన్నకు దక్కిందన్నారు. ప్రతీనెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించే వలంటీర్ల సేవలను కొనియాడారు. వలంటీర్లతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్, టి.కె.పురం సర్పంచ్ మొదలవలస యోగీశ్వరి, వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తి, పార్టీ నాయకులు ముద్దాడ లక్ష్మణరావు, ఈగల చిన్నారావు, కొల్ల రాము, బలగ గోవిందరావు, కొల్ల లక్ష్మనాయుడు, హౌసింగ్ ఎఈ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం..

నరసన్నపేట: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడంలో వలంటీర్ల పాత్ర అభినందనీయమని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. కోమర్తి, యారబాడు, ఉర్లాం సచివాలయాల పరిధిలో గల వలంటీర్లకు మంగళవారం సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమర్తిలో ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్ల సేవలను కొనియాడారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు చింతు రామారావు, సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, సర్పంచ్‌లు యాబాజి రమేష్, పోలాకి నర్సింహమూర్తి, పుట్ట ఆదిలక్ష్మి, మంతిన రాము, వైఎస్సార్‌సీపీ నాయకులు సురంగి నర్సింగరావు, బొబ్బాది ఈశ్వరరావు, ఉంగటి రాజు, నడిమింటి శాంతారావు, సతివాడ రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు సేవా ధృక్పథంతో పనిచేయాలి

సారవకోట: వలంటీర్లు సేవా ధృక్పథంతో పనిచేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని అలుదు సచివాలయ పరిధిలోని వలంటీర్ల సన్మాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ విశ్వేశ్వరరావు, తహసీల్దార్ ప్రవల్లికాప్రియ, సర్పంచ్ సాగిపల్లి దండాసి, ఎంపీటీసీ పంచిరెడ్డి జ్ఞానేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు మురళి, మల్లేష్ పాల్గొన్నారు.



నరసన్నపేట: కోమర్తిలో సత్కారం పొందిన వలంటీర్లతో ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

క్రికెట్ టోర్నీ విజేత రాగోలు



క్రీడాకారులతో సువ్వారి గాంధీ

ఆమదాలవలస రూరల్: క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉత్సాహంతోపాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ నాయకులు సువ్వారి గాంధీ అన్నారు. మండలంలో చీమలవలస గ్రామంలో రెండు వారాలపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 24 క్రికెట్ జట్లు పాల్గొనగా రాగోలు జట్టు ప్రథమ, చీమలవలస కాలనీ ద్వితీయ, చీమలవలస తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సువ్వారి గాంధీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగవకాశాలు మెరుగుపడతాయన్నారు. క్రీడాపోటీల్లో గెలుపు, ఓటమిలను ఒక్కటిగా భావించాలని సూచించారు. సిక్కోలు జిల్లా నుంచి చాలా మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సర్పంచ్ సనపల చల్లంనాయుడు, పేడాడ వైకుంఠరావు, బగాది నేతాజీ, గురుగుబెల్లి రాజశేఖర్, రామకృష్ణ, సుధాకర్, జగన్నాథం, రమేష్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన గుర్రపుడెక్క



సాగునీటి కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క

ఆమదాలవలస రూరల్: మండలంలో చెవ్వాకులపేట గ్రామం సమీపంలో గల సాగునీటి ప్రధాన కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ సాగునీటి కాలువ ద్వారా ఆమదాలవలస మండలంలో చెవ్వాకులపేట, పొన్నాంపేట రామచంద్రాపురం, సరుబుజ్జిలి మండలంలో పురుషోత్తపురం, ఫకీర్‌సాహెబ్‌పేట, అల్మాజీపేట, శ్రీకాకుళం మండలంలో నైర, పొన్నాం, బట్టేరు గ్రామాల్లో సుమారు 1,500 ఎకరాలకు సాగునీరు సరఫరా జరుగుతుంది. పంటలకు సాగునీరు అందించే నైరా చానల్‌లో గుర్రపుడెక్క వల్ల ప్రతి ఏడాది సాగునీరు అందకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ పంటలకు ప్రధానంగా సాగునీరు అందించే 13.35 కిలో మీటర్ల మేర ఉన్న ఈ కాలువలో గుర్రపుడెక్కలు పూడికపోవడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వేసవిలో యంత్రాల ద్వారా, ఉపాధి హామీ పథకం ద్వారానైనా గుర్రపు డెక్కను తొలగిస్తే రైతులకు కొంత మేలు జరుగుతుందని చెబుతున్నారు.

పనులకంటే వేతనాలు ఎక్కువ

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడి



వివరాలు వెల్లడిస్తున్న సామాజిక తనిఖీ బృందం సభ్యులు

హిరమండలం: ఉపాధి హామీ పథకం ద్వారా 2022–23 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.10.25 కోట్లతో చేపట్టిన 379 పనులకు సంబంధించి మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు, ఏపీడీ రాధ హాజరయ్యారు. మండలంలో ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు సమాజిక తనిఖీ బృందం సభ్యులు ఇద్దరు, ఎస్‌ఆర్‌పీలు ఏడుగురు, డీఆర్‌పీలు ఐదుగురు నిర్వహించిన తనిఖీల్లో గుర్తించిన లోటుపాట్లను ఎస్‌ఆర్‌పీలు మన్మథరావు, వెంకటరావు ప్రజావేదికలో వెల్లడించారు. పనిచేసే ప్రదేశాల్లో బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. మేట్లపై ఆధారపడి పనిచేస్తున్నారని, మస్తర్లలో దిద్దుబాట్లు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా పలు పంచాయతీల్లో జరిగిన పనులకంటే వేతనాలు ఎక్కువగా చెల్లింపులు జరిగాయని, పనుల కొలతల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు పీడీ దృష్టికి తీసుకువచ్చారు. డ్వామా పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల కొలతల వ్యత్యాసాలపై ఏపీడీతో దర్యాప్తు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి పనులకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్లు.. మేట్లపై ఆధారపడకుండా ఎవరి పనులు వారే చేయాలని ఆదేశించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ ఎ.శ్రీనివాసరావు, హిరమండలం సర్పంచ్ డి.సుందరమ్మ, ఉప సర్పంచ్ వి.బాలరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏపీ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల రామకృష్ణ, యందవ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, వేతనదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



రహదారిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని మాకివలస గ్రామానికి సమీపంలో జాతీయ రహదారి 326–ఎ నుంచి మాకివలస, కోదడ్డపనస మీదుగా జలుమూరు మండలంలోని నగిరికటకం గ్రామానికి కలిపే రహదారిని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.10 కోట్ల నాబార్డు నిధులతో 11 కిలో మీటర్ల పొడవు గల రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు రూ.2 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. ఆర్‌అండ్‌బీ ఈఈ సత్యనారాయణ, డీఈఈ తిరుపతిరావు, ఏఈ యోగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్ సాగిపల్లి దండాశి, ఎంపీటీసీ పంచిరెడ్డి జ్ఞానేశ్వరి, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లల్లో సంక్షేమ విప్లవం



వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రం కొత్తూరులోని దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి సారిపల్లి ప్రసాదరావు, గండవలస ఆనందరావు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి గెలవడం ఖాయమన్నారు. దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో నంబర్ వన్ రాష్ట్రంగా దూసుకుపోతుందన్నారు. పార్టీ నాయకులు వనము లక్ష్మీనారాయణ, పంకజదాస్, బి.రామకృష్ణ,ఆపీస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస: 33/11 కేవీ పార్వతీశంపేట సబ్–స్టేషన్ పరిధిలో గల 11 కేవీ వెంకయ్యపేట ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మలను బుధవారం తొలగించనున్నారు. ఈ మేరకు ఈఈ ఎస్.బయ్యన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిమ్మాపురం, జగ్గుశాస్త్రులపేట, ఆర్.ఆర్ గ్రానైట్, మండాది ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తామన్నారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సారవకోట: తర్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని కిన్నెరవాడ సచివాలయ పరిధి తొగిరి పంచాయతీ తర్లి, కొమ్మువలస గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోరి వచ్చి ఈ నాలుగేళ్లలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వడ్డినవలస, కొమనాపల్లి నుంచి తర్లి గ్రామానికి రోడ్డు మంజూరైందని, పనులు సగంలో నిలుపుదల చేశారని, వాటిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. తన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కొమ్ముమవలసలో తాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని, ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు సాగిపల్లి దండాశి, బాడాన కృష్ణారావు, శంకరబాబు, గోవిందరావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు మట్ట జగన్, రావాడ శ్రీనివాసరావు, తంగి రమణ, మామిడి కాంతారావు, గొర్లె ఢిల్లీరావు, మామిడి అనీల్, రెడ్డి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన ఎంతో బాగుంది

కొత్తూరు: జగనన్న పాలన ఎంతో బాగుందని గురండి గ్రామ సచివాలయం పరిధి దాశరథీపురం గ్రామానికి చెందిన పారిశిల్లి బైయ్యన్న, ఇప్పై రత్నాలమ్మ, చిన్నమ్ముడు, శ్రీశైలం, అమన్నమ్మ, జ్యోతితోపాటు పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. దాశరథీపురం, కాశీపురంలో గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న సీఎం జగనన్న పది కాలలపాటు సీఎంగా ఉండాలని పలువురు మహిళలు తమ సంతోషాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. సీఎం జగన్ ఈ నాలుగేళ్లలో పేదలు, విద్యార్థులు, రైతులు, కార్మికులతోపాటు పలు వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ బోర సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకునేందుకు పేదరికం అడ్డు కాకుడదన్న ఆలోచనతో అమ్మ ఒడి కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. రైతు భరోసా, పెట్టుబడి రాయితీ వంటి పథకాలు అమలు చేయడంతోపాటు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీల ద్వారా ఆ పార్టీ కార్యకర్తలకే పథకాలు మంజూరు చేసేవారాన్నరు. నేడు అలా కాకుండా గ్రామ సచివాలయాల ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసి, లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తన్న సీఎం జగన్‌కు ప్రతిఒక్కకూ అండగా ఉండాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, పడాల లక్ష్మణరావు, గేదెల వాసు, గోవిందరావు, కృష్ణ, రామకృష్ణ, రవి, కామక త్రినాథరావు, గండివలస ఆనందరావు, వనుము లక్ష్మీనారాయణ, పంకజదాస్, ఈఓపీఆర్డీ కృష్ణారావు, ఏపీఓ ప్రమేలత, ఏపీఎం త్రినాథమ్మ, పంచాయతీ కార్యదర్శి జీవీ రమణ, వీఆర్వో తోట సత్యనారాయణ, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తూరు: దాశరథీపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వైభవంగా తాటిపోలమ్మతల్లి ఉత్సవం

టెక్కలి రూరల్: మేజర్ పంచాయతీ పరిధి గోపీనాథపురం గ్రామదేవత తాటిపోలమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. మహిళలు ఘటాలు, ముర్రాటలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి చల్లదనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడేళ్ల తరువాత ఉత్సవం జరగడంతో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.



ముర్రాటలతో వెళ్తున్న మహిళలు

బీజేపీకి పెరుగుతున్న ఆదరణ



మాట్లాడుతున్న విజయానంద రెడ్డి

నరసన్నపేట: కేంద్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో బీజేపీ పాలనపై ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని శ్రీకాకుళం జిల్లా బీజేపీ ఇన్‌చార్జి ఎస్.విజయానందరెడ్డి అన్నారు. నరసన్నపేటలో మంగళవారం బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న పథకాలు, ప్రధాని నరేంద్ర మోడీ పాలన తీరును వివరించారు. పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ పూడి తిరుపతిరావు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దువ్వాడ రాజకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, బీజేపీ నాయకులు సాగి కాశీనాథరెడ్డి, అట్టాడ రవిబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.